విభిన్న ప్రతిభావంతుడికి సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని అహోబిలాపురం కాలనీలో చిరువ్యాపారం సాగిస్తున్న విభిన్న ప్రతిభావంతుడిని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కిశోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఏటా డిసెంబర్ 3వతేదీన ఐక్యరాజ్యసమితి అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించనున్న నేపధ్యంలో విభిన్న ప్రతిభావంతుడు గోపాల్‌ను సత్కరించామన్నారు. సొంతంగా చిల్లర కొట్టు పెట్టుకొని స్వతహాగా జీవనం కొనసాగిస్తున్నారని ఆ కాలనీవాసులకు గోపాల్ ఆదర్శంగా ఉన్నారన్నారు. గోపాల్ నేర్పు ఓర్పును చూసిన తర్వాత తాను ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అన్ని రంగాలలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించి, వారిని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపించటం విభిన్న ప్రతిభ వంతుల శాఖ అన్ని నిర్వహణ సంస్థలతో కలుపుకుని, శారీరక, మానసిక, ఇంద్రియ వైకల్యం తో బాధపడే వారిని గుర్తించి వారిని సమసమాజం లో భాగస్వామ్యం చేయాలని కోరారు. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా అటువంటి వారికి మూడు చక్రాల స్కూటీ, టచ్ ఫోన్, లాప్టాప్, వినికిడి యంత్రాలు వంటి ఆధునిక పరిజ్ఞానంతో కూడిన వస్తువులు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వైకల్యం సంతోషాన్ని దూరం చేయకూడదు, తనలో వున్న కళను వెలికి తీసి తద్వార వైకల్యాన్ని అధిగమించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంగులయ్య తదితరులు పాల్గొన్నారు

ఉక్కు పరిశ్రమ పాదయాత్రను జయప్రదం చేయండి

సిపిఐ రిమ్స్ జోన్ కార్యదర్శిబి పగడపూల మల్లికార్జున

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని స్థానిక 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ వద్ద ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పాదయాత్ర గోడ పత్రాలను రిమ్స్ జోన్ కార్యదర్శి పగడపూల మల్లికార్జున విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 నుండి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జమ్మలమడుగు కన్యతీర్థం నుండి కడప కలెక్టరేట్ వరకు జరిగే ఉక్కు పరిశ్రమ నిర్మాణ పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ పాల్గొంటున్న నేపథ్యంలో నగరంలోని ప్రజలు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాయలసీమ నడిబొడ్డు ప్రాంతమైన కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని 2011 నుండి సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభించి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలనే డిమాండ్ తో అనేక పోరాటాల నేపథ్యంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన రాష్ట్ర విభజన హక్కు చట్టంలో చేర్చారన్నారు. ఈ పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, పార్లమెంటు సభ్యులు బినయ్ విశ్వం, జాతీయ కార్యదర్శి నారాయణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, జి.ఓబులేసులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ పాదయాత్రకు కడప నగరంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు అన్ని రకాల ప్రజానీకం మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నారాయణ, సిపిఐ నాయకులు దస్తగిరమ్మ, ఆదిలక్ష్మీ, చిట్టిబాబు, సాలమ్మ, మునెయ్య, సుంకమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధికి అగ్రతాంబూలం

విశాలాంధ్ర-తొండూరు: వైసీపీ పాలనలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ అగ్రతాంబూలం ఇవ్వడం అభినందనీయమని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలం పార్నపల్లె చిత్రావతి ప్రాజెక్టు వద్ద పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.5.6కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను సీఎం జగన్ శుక్రవారం ప్రారంభించడం శుభపరిణామన్నారు. నిన్నమొన్నటి దాకా చిత్రావతి అంటే చాలా మందికి తెలియదన్నారు. మరింత ముందుకు వెళితే చిత్రావతి కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోపడుతూ వచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యనివ్వడం, గండికోట ప్రాజెక్టు నిర్మాణం 80నుంచి85శాతం వరకు పూర్తిచేయడం గొప్ప విషయమన్నారు. ఇక ముఖ్యమంత్రిగా ఆయన తనయుడు జగన్ అధికారం చేపట్టిన తర్వాత తండ్రి తరహాలోనే సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు. దీంతో చిత్రావతిలో సుమారు 10టీఎంసీల వరకు నీరు నిల్వ చేయడం చారిత్రకమన్నారు. గత మూడేళ్లుగా చిత్రావతిలో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల నియోజకవర్గ పరిధిలోని పులివెందుల, లింగాల, వేముల, వేంపల్లె మండలాలల్లో వంకలు, వాగులు ప్రవహిస్తూనే ఉన్నాయన్నారు. చిత్రావతిలో పూర్తిస్థాయి సామర్థ్యంతో నీరు ఉండటం వల్ల పర్యాటకుల సంక్షేమం కోసం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం శుభశకునమన్నారు.

జాతీయ అవార్డుకు ఎంపికైన జిల్లా వాసి తాహిర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మారుతి నగర్ లో నివాసముంటున్న సామాజిక సేవకుడు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ జాతీయ అవార్డుకు ఎంపికైనారు. తాహిర్ గత 12 పనేండు సంవత్సరాల నుంచి ఎన్నో సామాజిక సేవలు చేస్తూ మన జిల్లా లోనే కాక రాష్ట్రంలో కూడా ఎన్నో సేవలను పేదలకు అందిస్తూ మంచి సంస్థ ప్రతినిధిగా గుర్తింపు పొందారు.ఇటి వాలా డాక్టరేట్ తో కూడా గుర్తింపు పొందారు. అలాగే వారి సేవలను చూసి హెూప్ మిర్రర్ ఫౌండేషన్ వారు ప్రపంచ స్వచ్ఛంద సేవ సంస్థల దినోత్సవం సందర్భంగా తాహిర్ కి జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ జాతీయ అవార్డు పురస్కార కార్యక్రమం 05.12.22 తేదీన సోమవారం నందు మహారాష్ట్ర ముంబాయిలో ఉన్న ఫైవ్ స్టార్ హెూటల్ పెనుసులా గ్రాండ్ వేస్ట్ అంధేరీ నందు జరగనున్నది. కరోనా కష్టకాలంలో దేశంలో ప్రజలకు సేవలు అందించిన దేశంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలకు మంచి సేవలు చేస్తున్న సంస్థ ప్రతినిధులకు గోల్డెన్ ప్రిస్టేజ్ అవార్డుతో పేరుతో సత్కరించునున్న హెూప్ మిర్రర్ ఫౌండేషన్. ఈ కార్యక్రమంలో ప్రముఖ హిందీ సినీ నటీనటులు,కేంద్ర మంత్రులు అధికారులు తదితరులు పాల్గొంటారని సమాచారం. జన వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తనను ఒక్కరునే ఎంపిక చేశారన్నారు.ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టం

విశాలాంధ్ర-వేంపల్లె: దివ్యాంగులకు సేవ చేయడం కూడా ఓ అదృష్టమని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక భవిత సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ వైకల్యం వారి శరీరానికేకానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న వేంపల్లి భవిత సెంటర్ సిబ్బంది యశోద ,రామాంజులు రెడ్డి , ఫీజియోథెరపిస్టు డాక్టర్ ఆనంద్, కేర్‌టేకర్ సుజాతలను సన్మానించారు.విశిష్ట అతిధి గా పాల్గొన్న ఉర్దూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ మాట్లాడుతూ వేంపల్లి భవిత సెంటర్ సేవలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. చిన్నారుల సర్వతోముఖ అభివృద్ధికి కృషిచేస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులు కూడా సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనపరిచిన దివ్యాంగ విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. రామాంజులరెడ్డి కుమార్తె భవ్య లత రెడ్డి, కుమారుడు ఉదయ్ కుమార్ రెడ్డిల అధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు మదర్ థెరిస్సా దివ్యంగులసేవ సమితి షాకీర్ హుస్సేన్ , బాషా, అల్తాఫ్ పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. హిందీటీచర్ రాజా పిల్లలకు బస్ పాసు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ సిబ్బంది, సీఆర్పీలు నాగరాణి, సూర్యకుమారి, అబ్దుల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధమ రాష్ట్రపతి డా.బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో శనివారం భారతదేశ ప్రధమ రాష్ట్రపతి దివంగత డా.బాబు రాజేంద్రప్రసాద్ 138వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి తిరుమల తిరుపతి దేవస్థానం మూలధార్మిక మండలి సభ్యులు మూలే రామమునిరెడ్డి, చైతన్యసాంఘీక సేవాసంఘం అధ్యక్షులు కరుమూరి వెంకటరమణయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డా.బాబు రాజేంప్రసాద్ గారు అకుంఠిత దేశ భక్తుడు అని, అనేక పోరాటాలలో బ్రిటీష్ వారిని ఎదిరించి జైలుపాలయ్యారని అన్నారు. స్వాతంత్ర్యంలో పాల్గొని స్వాతంత్ర్య సాధనకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రవిబాబు, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4, 5, 6 తేదీల్లో విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని పెద్దకొత్తపల్లె, చిన్నకొత్తపల్లె, చెంచుగారిపల్లె, మోదీసాబ్ పల్లె, ముమ్మడగుంటపల్లె, గంగపేరూరు, పెన్నపేరూరు, బాపనపల్లె, దోంతెరపల్లె, నరసన్నగారిపల్లె, గొల్లపల్లె, దర్జిపల్లె, ఇబ్రహీంపేట, రాచగుడిపల్లె, రాచపల్లె గ్రామాలలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని మండల ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు. ఒంటిమిట్ట సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కోసమై ఈ అంతరాయం ఉంటుందని దీన్ని ఈ గ్రామ ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు.

గండికోట ముంపువాసుల కష్టాలు తీరేదెన్నటికో

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగం చేసి సర్వస్వం కోల్పోయిన ముంపు వాసులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. లక్షలాది మందికి త్రాగునీరు, సాగునీరు అందించే గాలేరు నగరి సుజల స్రవంతిలో అంతర్భాగం అయిన గండికోట ప్రాజెక్టు ముఖ్యమైనది. ఈ ప్రాజెక్టు కోసం కొండాపురం మండలంలో 21గ్రామాలు, ముద్దనూరు మండలంలో ఒక గ్రామం ముంపునకు గురయ్యాయి. మా ప్రాంత వాసులకు ఏ మాత్రం ఉపయోగం లేని ప్రాజెక్టు అయినప్పటికి రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యంగా త్యాగం చేస్తే త్యాగవాసులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం గండికోట ఎత్తిపోతల పథకంను సందర్శించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును కలిసి ముంపు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడత 14గ్రామాలకు రావాల్సిన రూ.3లక్షల 25వేలు ప్యాకేజీని వెంటనే అందచేయాలని అదేవిధంగా అర్హత కలిగి నేటికి పునరావాసా జాబితాలో పేర్లు లేనివారిని వెంటనే సోషియే ఎకనమిక్ సర్వే నందు చేర్చాలని, ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లలో మౌలిక వసతులు కల్పించాలని, పునరావాసా ప్యాకేజీ నిర్ధారించే వయస్సు కటాఫ్ తేదిని ఈ సంవత్సరం డిశెంబర్ వరకు పొడిగించాలని, గ్రామాలలో ముంపునకు గురైన ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గుడి, చర్చి, మసీదులను ఆయా గ్రామాల్లోనే ఏర్పాటుచేయాలని, అదేవిధంగా ఈ ప్రాంతంలో ఒక చిన్న పరిశ్రమ ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలని ప్రతి నిర్వాసిత కుటుంబానికి 2ఎకరాల భూమిని ఇవ్వాలని సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. తమ త్యాగాలను గుర్తించి అన్ని సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి జయంతు, రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, అభ్యుదయ మానవహక్కుల జాతీయ నాయకురాలు రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు సిసిని వేధింపులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

దళిత ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల ప్రతినిధులు, దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పడిగే వెంకట రమణ,ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను, దళిత వేదిక జిల్లా కన్వీనర్ చిన్న ఓబి గాండ్ల ఓబయ్య మాట్లాడుతూ కాశినాయన మండలంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న కందుల భాస్కర్ బదిలీపై పోరుమామిళ్ల మండలానికి వచ్చారు. ఇతను అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని శ్రీనిధి ఏజీఎం రమణారెడ్డి,ఏరియా కోఆర్డినేటర్ వెంకటసుబ్బారెడ్డిలు, ఏ.పి.ఎం అశోక్ రెడ్డిలు కలసి గతంలో చేసిన అవినీతి అక్రమాలను దళిత వర్గానికి చెందిన భాస్కర్ పై నెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న నింద వేశారు. సి.సి.గా పని చేస్తున్నటువంటి భాస్కరు కేవలం దళిత వర్గానికి చెందిన వాడని అతనిపై కక్షపూరితంగా కొంతమంది వారికి అనుకూలమైన వారితో సీసీ పై ఫిర్యాదులు చేయించి ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ అవినీతి అక్రమాలను కప్పిపుచ్చేందుకు వారు చేస్తున్న కుట్రలో భాస్కర్ బలైపోతున్నాడని వారన్నారు. అదేవిధంగా నిరపరాదులకుశిక్షలు పడకూడదని వాస్తవ పరిస్థితులను విచారించి చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో లక్షలాది రూపాయల వెలుగు మహిళల నిధులు అందిన కాడికి దండుకున్న ఏపిఎం, ఏజీఎం క్లస్టర్ ఇన్చార్జిల పైన వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ కనీసం ఇన్ని దపాలు పత్రికల్లో టీవీల్లో వస్తున్నప్పటికీ ఆరోపణల పట్ల జిల్లా అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితులను వెంటనే తెలియజేయకపోతే జిల్లా ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని లేనిపక్షంలో అవినీతి తిమ్మింగ్లాల అవినీతి అక్రమాలను వెలుగు తీసేందుకు ప్రజాసంఘాలు సిద్ధంగా ఉన్నాయని వెంటనే విచారణ జరిపి ఉన్నతాధికారులు బాధ్యుల పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇలాంటి విషయాల పైన నిర్లక్ష్యంగా చూసేటువంటి అధికారుల పట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో వెలుగులోకి తెచ్చి వారి పట్ల చర్యలు తీసుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.. బాధితుడైన సీసీ కందుల భాస్కర్ కు ప్రజాసంఘాల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని నిజాలు తెలిసేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబల్లి ప్రసాద్ రావు, దళిత నాయకులు సగిలి బాలగురయ్య,జకోబ్, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

పాత విధానంలోనే ఎఫ్ఏ-2 పరీక్షలా..!

ఓఎంఆర్ ఇబ్బందులతో మార్పులు -వాట్సాప్ ప్రశ్నాపత్రాలు ప్రారంభమైన పరీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ప్రయోగాలు వేదికగా మారింది. పరీక్షలు విధానంలో తెస్తున్న మార్పులు విద్యార్థులకు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయి. ఎఫ్ఏ-1 పరీక్షలు ఓఎంఆర్ విదానంలో నిర్ణయించారు. ప్రభుత్వం ఎఫ్ఏ2 మాత్రమే పాత పద్ధతిలోనే నిర్వహించాలని ప్రారంభమై ఎఫ్ఏ2లో ప్రారంభం అయ్యాయి. కాని ఎఫ్ఏ1 పరీక్షలు 1వ తరగతి నుండి 8వ తరగతి, 9, 10 తరగతుల విధ్యార్థులకు మాత్రమే పాత విధానంలో పరీక్షలు రాయించారు. ఓఎంఆర్ షీట్ విధానంతో తప్పులు దొర్లడంతో విధ్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నుండి ఇచ్చిన వత్తిళ్లతో ఎఫ్ఏ2 పరీక్షలను పాత విధానంలో నిర్ణయించాలని పాఠశాల విద్యాశాఖ నిర్వహించాల్సి ఉంటుందని అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా సబ్జెక్టులకు సంబంధించి ఇచ్చిన సిలబస్‌తోనే ప్రశ్నలు ఉంటాయి. గంట ముందే ప్రశ్నపత్రాలు: గతంలో ఎస్ఈఆర్‌టి అందించే ప్రశ్నపత్రాలు డీసీఈబి ముద్రించి మండల వనరుల కేంద్రానికి పంపిచేవారు. సీఆర్పీల ద్వారా పాఠశాలకు ప్రశ్నపత్రాలు అందించేవారు. వీటిని స్కూళ్లకు కాంప్లెక్స్‌లో భద్రపరిచేవారు. అయితే ఈసారి దానికి భిన్నంగా వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రాలు హెచ్ఎంలకు మొబైల్‌ఫోన్లకు పంపనున్నారు. ముద్రించిన ప్రశ్నపత్రాలను పరీక్ష ముందు లీకౌతున్నట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఏ సబ్జెక్టు ఈ రోజుల్లో ఆ ప్రశ్నపత్రాలు పరీక్ష నిర్వహణకు గంట ముందు వాట్సాప్‌లోనే ప్రశ్న పత్రాలు సంబంధిత అధ్యాయాలు బోర్డుపై రాసి విధ్యార్థులకు అది రాసుకొని సమాధానాలు రాయాల్సిఉంటుంది.

షెడ్యూల్ ఇలా:

ఎఫ్ఏ-2 పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభంఅయ్యాయి. ఐదు వరకు ఉదయం 6నుండి 8వరకు, 9, 10 తర్వాత విధ్యార్థులకు మాత్రం ఉదయం పూట రెండో పరీక్షలు ఈనెల 6వ తేది నుండి 10వ తేదిలోగా మూల్యాకనం చేస్తారు. మూల్యాంకనం చేసిన జవాడు పత్రాలు ప్రభుత్వం పాఠశాలలు సంబంధిత ఎంఈఓలు, హెచ్ఎంల ద్వారా ప్రశ్నిస్తారు. ప్రైవేటు పాఠశాలలో అయితే ప్రత్యేక బృందాలు పరిశీలిస్తాయి. ఈనెల 12వ తేది నుండి 18వరకు మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ఆర్ఎఎం ఆర్ఆర్ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఓటు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహశీల్దార్ జి. అమరేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఎలెక్షన్ డెప్యూటీ తహశీల్దార్ షేక్ అబ్దుల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ 18 సం. లు నిండిన, భారతీయ పౌరసత్వం కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అని చెబుతూ, వీటికి సంబంధించిన అప్లికేషను ఫారం-6 విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు రణతేజా రెడ్డి, డా.వినోద్ కుమార్, డా. పవన్‌కుమార్ రెడ్డి, అశోక్ కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరు పేదలకు అన్నదానం చేయాలని సమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ వద్ద చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు సేవా దృకృధంతో పేదలకు, వృద్ధులకు, అనాధలకు అన్నదానం చేయాలని అన్నారు. అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌడం రవి, అక్రమ్, చల్లా రవి, జయచంద్ర, సీతంపల్లె రమణ, ప్రసాద్ రాయల్ పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి: నీలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ దిగుబడి దాదాపు 80 లక్షల టన్నులు ఉండగా, పూర్తి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కానీ ప్రభుత్వం కేవలం 30 లక్షల టన్నులు మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. గత 15 రోజుల్లో కేవలం ఐదు లక్షల టన్నులు మాత్రమే సేకరించారు అన్నారు. 17శాతం తేమ ఉంటేనే కొనుగోలు చేస్తాం అనడం సరికాదన్నారు. తేమ శాతం అధికంగా ఉన్నప్పటికీ, తడిసిన ధాన్యం ఉన్నప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. అలా కాని పక్షంలో దళారులు, మిల్లర్లు ఐదు నుంచి ఎనిమిది కేజీలు తరుగు తీస్తున్నారు అన్నారు.దీంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. లోడింగ్ ,అన్లోడింగ్ చార్జీలు సైతం రైతుల వద్ద నుంచి మిల్లర్లు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీగా ,ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటరమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

బిసిలను అణగదొక్కిన చంద్రబాబు: వైసీపీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో వెనుకబడిన కులాలను బిసి లను మోసగాడు చంద్రబాబు నాయుడు అణగదొక్కారని వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాలు మేరకు బిసి గర్జన సభను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ మళ్ళీ బిసి లను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు వస్తున్నాడు తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నెల 7 తేదీన 80 వేల మంది బిసి లు ఒకే వేదికపై ఆసీనులు కానున్నారన్నారు. బిసి గర్జన సమావేశంలో బిసి సీనియర్ నాయకులు కొరెడ్డి సిద్దయ్య, బిసి మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రహ్మణ్యం,యామల రాజా, నాగేశ్వర రావు, కొర్లకుంట శంకర, పెనుగొండ సుబ్బరాయుడు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

వికలాంగుల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా పాత రిమ్స్ నందు ఉన్నటువంటి అల్ కేంద్రం లోని పిల్లలు విద్యార్థులు కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని 25 వ డివిజన్ హెల్త్ సెక్రటరీ కవిత అల్ ఫిఫా నిర్వాహకులు కలిసి జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ ర్యాలీ కో-ఆపరేటివ్ కాలనీ నుండి మొదలై మున్సిపల్ స్టేడియం లోన ముగిసినది ఈ కార్యక్రమం నందు పాల్గొన్న హెల్త్ సెక్రటరీ కవిత మాట్లాడుతూ గతంలో కరోన భయం యందు ఈ పిల్లలకు జిల్లా అధికారుల సూచన మేరకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వికలాంగులకు ప్రత్యేకమైన దినము ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగులు కలిసి ఎంతో సంతోషంగా ఉత్సాహంగా యొక్క మనోభావాలను పంచుకుంటూ తోడ్పడే విధంగా ఏర్పాటు చేసుకునేటువంటి దినం కావున దివ్యాంగులందరికీ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నాయకుల వేశాధారణం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

మహ్మద్‌రఫీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత 22 సంవత్సరాలుగా మానసిక దివ్యాంగ పిల్లలకు సేవ చేస్తూ వారిని ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో అలసిఫా వ్యవస్థాపకులు అయినటువంటి మహమ్మద్ రఫీని ప్రభుత్వ అధికారులు, అనధికారులు కలిసి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. వారు అల్‌షిఫా మహమ్మద్ రఫీ పిల్లల పట్ల శ్రద్ధతో వారిని వారి భవిష్యత్తుకు వేయిస్తూ వారిని సకలాంగులకు మార్చడంలో తన జీవితాన్ని పణంగా పెట్టి నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం జూన్ నెలలో అల్‌షిఫా విద్యార్థికి ప్రభుత్వ ఉద్యోగం కూడా వరించేలా చేయడం జరిగింది.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కలసపాడు : ఈనెల తొమ్మిదో తేదీన జరుగు సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ కలసపాడు మండల సెక్రెటరీ జాకోబ్ పిలుపు నిచ్చాడు. శనివారం నాడు కలసపాడు స్థానిక ఆర్టిసి బస్టాండ్ లో సిపిఐ పాదయాత్ర గోడపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాకోబు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాక మునుపు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ పాలల్లోకి వస్తే మూడు నెలల్లోనే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ఆధీనంలో నిర్మిస్తానని వాగ్దానం చేసి ఈరోజు మాట తప్పడం ఎంతవరకు సబబు ఆయన ప్రజలకు వివరణ ఇవ్వాలని పేర్కొన్నాడు. మాట తప్పడు కాబట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కన్నెతీర్థం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించబోతున్నామని ఈ పాదయాత్రలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుద్దుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పాల్గొంటున్నారని ఈ పాదయాత్రను మండలంలోని ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల సహాయ కార్యదర్శి నారాయణ చిన్నప్ప భాష మోషే పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారామస్వామి దేవాలయ శంకుస్థాపన

విశాలాంధ్ర-అట్లూరు : వైయస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం అట్లూరు పంచాయతీ అట్లూరు అరుంధతి వాడ కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి పరివేక్షణలో అట్లూరు అరుంధతి వాడ కాలనీకి శ్రీ సీతారామస్వామి దేవాలయం మంజూరైంది. శనివారం శ్రీ సీతారామస్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎఫ్ ఇంచార్జ్ వై ప్రద్దున రెడ్డి, దేవాలయ పర్వేక్షకులు అట్లూరు గోపాలయ్య అలాగే మండల కన్వీనర్ వై ప్రద్దున రెడ్డి, మండల మహిళా కన్వీనర్ పి నాగేశ్వరమ్మ, సహా కన్వీనర్ ఎం సునీతమ్మ, గ్రామ పెద్దలు మహిళలు అందరూ పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అట్లూరు గ్రామ సర్పంచ్ అట్లూరు ఎల్లమ్మ పాల్గొన్నారు.

రామాపురంలో వైభవంగా మోక్షదా ఏకాదశి



విశాలాంధ్ర - కమలాపురం : మండలం పరిధిలోని రామాపురం క్షేత్రంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ మహా లక్ష్మీ సమేత మోక్షనారాయణ స్వామి, వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో వైభవంగా మార్గశిరమాస శుక్ల మోక్షదా ఏకాదశి వేడుక వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం, కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహాలక్ష్మీ సమేత మోక్షణారాయన స్వామి వార్లు గరుడ వాహనంపై విహరించారు. ఆలయ నిర్వాహకులు కాశిభట్ల సాయినాథ్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



డిసెంబర్ 6 న జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చే అవకాశం

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 6 న జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ స్పందన హాలులో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. జేసీ సీ.ఎం.సాయికాంత్ వర్మ, కడప నగర పాలక సంస్థ కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండాలి

జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : సమాజంలో వికలాంగుల పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండాలని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం పోరుమామిళ్ల భవిత సెంటర్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఓ డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి హాజరై అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో సమాజ ఆదరణ కోల్పోకుండా అందరూ ప్రేమాభిమానాలు చూపాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్న వయసులో వీరి పట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలు చూపి వారి మనసులో తమ లోపాలను గుర్తు లేకుండా చూడాలన్నారు. ప్రపంచంలో ఎంతో మంది దివ్యాంగులు తమమీద సంపదతో అందరికీ ఆదర్శంగా నిలిచిన మేధావులు ఉన్నారన్నారు. ఖగోళ శాస్త్రాన్ని కనుగొన్న శాస్త్రవేత్త ఒక దివ్యాంగుడు అని గుర్తు చేశారు. వికలాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని పిఓ పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగుల పిల్లలకు బహుమతులను పిఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఘు రాములు, బ్రహ్మంగారిమఠం సర్పంచ్ సోమిరెడ్డి పల్లె రామయ్య, టేకూర్ పేట సర్పంచ్ రమణారెడ్డి, టీచర్ సురేంద్ర రెడ్డి, ఇన్‌క్లుసివ్ ఎడ్యుకేషన్ టీచర్ సునీల్,బద్దెన కళా పీఠం అధ్యక్షుడు గంగాసాని సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన సీఎం జగన్

జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మైనార్టీల మీద కక్ష గట్టి మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన పరిపాలన సాగిస్తుందని కడప జిల్లా పర్యటనలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లా మైనార్టీల సమస్యలు వెల్లువలా ఉన్నాయని కనీసం మన జిల్లా సమస్యలను అయిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కడప జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ముస్లింల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం రూ.28 కోట్లతో హాజ్ హౌస్ నిర్మాణం చేపట్టి పనులన్నీ పూర్తి చేసినప్పటికీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హాజ్ హౌస్ ను వాడుకులోకి తేకుండా మైనార్టీల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించి హాజ్ హౌస్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి అక్కడి నుంచే కడప జిల్లా ప్రజలకు హాజీయాత్రను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.దుల్హని పథకం నిబంధనలు సడలించి పదవ తరగతి పాస్ కావాలని నిబంధన సరైనది కాదని ప్రతి మైనార్టీ పేదవానికి న్యాయం చేయాలని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ సబ్సిడీ రుణాలు, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, మైనారిటీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు తక్షణమే పెంచాలని సీఎం జగన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కడప పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అధిక ధరలతో అల్లాడుతున్న ప్రజలు

రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ పాలనలో ఆహార ధాన్యాలు నిత్యవసర వస్తువులు ధరలు పేద ప్రజలకు భారంగా మారాయని అక్రమార్జన ధ్యేయంగ ప్రతి వస్తువుపై అధిక ధరలు పెంచి పరిపాలన సాగిస్తున్నారని టీడీపీ కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వివిఎస్ అమీర్‌బాబు జగన్ పాలన పై ధ్వజమెత్తారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఇదేం కర్మ రాష్ట్రానికి పిలుపునిందుకొని 15వ డివిజన్ శివానందపురము నందు డివిజన్ ఇన్చార్జి కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అమీర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి పాల్గొన్నారు. కరెంట్ బిల్లులు, చెత్త పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను పెంచి ఆర్థికంగా మోయలేని భారాన్ని మోపారని 25 లక్షల పక్కా గృహాలు నిర్మించి ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పి మోసం చేశారని. ఒంటరి మహిళ వయోవృద్ధులు వికలాంగులు ఇస్తున్న పెన్షన్లను అనేక ఆంక్షలు పెట్టి రద్దు పరచాలని పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను సైతం లేకుండా చేశారని ఇదేం కర్మ రాష్ట్రానికనే కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టడం స్వాగతిస్తున్నామని స్వచ్ఛందంగా మిస్డ్ కాల్ ద్వారా ప్రజల చంద్రబాబుకు తెలియపరుస్తూ తప్పకుండా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గ పాలన అంతం కావాలని ప్రజలు శాపనార్థాలు పెడుతు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. 12వ డివిజన్ ఇంచార్జి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి నగర జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షుడు కొండ సుబ్బయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెల దస్తగిరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దూదే కుల నజీర్, నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు, గన్నెపాటి మల్లేష్, రాయుడు, జల తోటి జయకుమార్, మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురికినాటి సునీత, పార్వతి, జనార్దన్ రెడ్డి, ఒకటే డివిజన్ ఆంజనేయులు, కిరణ్ కుమార్ యాదవ్, యువ నాయకుడు కొండా రాజా, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ కుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం నివారణకు కృషి చేద్దాం

విశాలాంధ్ర- కలసపాడు : స్వచ్ఛమైన గాలి, వాతావరణంతో ప్రకృతి ని పెంపొందించెందుకోసం ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని బాస్ స్వచ్చంద సేవా సంస్థ డివిజన్ కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కలసపాడులో బాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవము సందర్భంగా జరిగిన సమావేశం నందు ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడం, చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని తెపారు. అడవుల రక్షణ, జంతువుల సంరక్షణ కోసం మనమందరం ప్రయత్నం చేద్దాం గంగమ్మ తల్లి కరుణించి వర్షాలు కురిచేందుకు ప్రకృతి సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఆర్గనైజర్లు,ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తిరుపతి నుండి శ్రీశైలం మల్లన్న సన్నిధి వరకు పాదయాత్ర చేపట్టిన డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చీర్ల జగ్గిరెడ్డిని శనివారం బద్వేల్-పోరుమామిళ్ల రహదారిలోని పెద్దులపల్లి గ్రామంలో మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, సహకారసంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం, సర్పంచులు సోమిరెడ్డిపల్లె రామయ్య, చెన్నకృష్ణారెడ్డి, అమీర్‌బాష, వైకాపా నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. త్వరలో బ్రహ్మంగారి మఠం రావాలని ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోరగా తప్పకుండా వస్తానని ఆయన తెలిపారు.

తేదేపా హయాంలోనే రాయలసీమ అభివృద్ధి

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాయలసీమ సమగ్రాభివృద్ధి జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ పేర్కొన్నారు. శనివారం ముక్తియార్ స్వగృహంలోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముక్తియార్ మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో రూ.10.747కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కాలం దాటుతున్న 30శాతం కూడ ఖర్చు చేయకపోవడం దారుణం అన్నారు. ఎక్కువ శాతం పన్నులు పెంచిన జగన్ ప్రభుత్వం రాయలసీమలోని సాగు, త్రాగునీటి ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు కేటాయించాలన్నారు. ప్రత్యేకహోదా సాధించి రాయలసీమలో పారిశ్రామిక ప్రగతిని సాధించాలన్నారు. అన్నమయ్య డ్యాం బాధితులకు పరిహారం చెల్లించాలని, డ్యాం గల్లంతుకు కారణమైన ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంత-అమరావతి ఎక్స్‌ప్రెస్ వే మరియు రాయలసీమ రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్రం వాటా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. వివేకానంద రెడ్డి హత్యలో సూత్రధారులకు శిక్ష పడేలా చేసి రాయలసీమలో హత్యా రాజకీయాన్ని నివారించాలన్నారు. కడప స్టీల్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎర్రచందనం మాఫియాపై కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. దారి మళ్లిన పంచాయతీ పురపాలక సంఘం నిధులకు స్థానిక సంస్థలకు తిరిగి కేటాయించాలన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి మూడు రాజధానుల ఆలోచన విధానాన్ని రద్దు చేసుకోవాలన్నారు. ముంపు రైతులకు పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలన్నారు. హంద్రీనీవా-గాలేరు నగరి రెండవ దశ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయలేదన్నారు. రాయలసీమకు జీవనాడి అయిన కృష్ణాజలాలు విడుదలకు కృషి చేయాలన్నారు. రాయలసీమ అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విశయంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలన్నారు. ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఢిల్లీ బృందం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రిని శనివారం కేంద్ర బృందం తనిఖీ చేసింది. రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల లలో ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ మానిటరింగ్‌లో భాగంగా శనివారం ఢిల్లీ నుండి వచ్చిన డాక్టర్ రమణ ఆధ్వర్యంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వన్ రాజుతో కలిసి కేంద్ర బృందం సభ్యులు ప్రాంతీయ ఆసుపత్రి లోని అన్ని విభాగాల (రక్తనిధి, కాన్పులు, డయాలసిస్, రేడియాలజి, ఆపరేషన్ థియేటర్‌లు, వార్డులు వాటికి సంబంధించిన రికార్డులు తనిఖీ చేసి అత్యవసర విభాగాలను పరిశీంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలు మెరుగు పడేందుకు, ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఆసుపత్రి సిబ్బందికి సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రతాప్ రెడ్డి, డాక్టర్ దివ్య శ్రీ, డాక్టర్ నవీన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు సీఎం జగన్ దంపతుల హాజరు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్సీఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం వ్యక్తిగత కార్యదర్శి రవిశేఖర్ కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి జగన్, భారతమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున బంధుమిత్రాదులు పాల్గొన్నారు. వివాహ వేడుకల అనంతరం ముఖ్యమంత్రి జగన్ వేంపల్లె మండలం ఇడుపులపాయ ఎస్టేట్‌కు వెళ్లారు.

భూమిరెడ్డి దంపతులకు పీఆర్ ఆశీస్సులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల ఇండ్లసిద్దాయపల్లె గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నేత భూమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి సోదరుడు సూర్యనారాయణరెడ్డి, మల్లేశ్వరి దంపతుల కుమారుడైన వినయ్‌కుమార్‌రెడ్డి వివాహ వేడుకలో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొని నూతన వధూవరులైన భూమిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీభార్గవి దంపతులను ఆశీర్వదించారు. శనివారం రామసుబ్బారెడ్డి, ఆయన సోదరుడైన గిరిధర్‌రెడ్డితో కలిసి ఇండ్ల సిద్దాయపల్లె గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సున్నపురాళ్లపల్లె సర్పంచ్ మణినాథరెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం రామసుబ్బారెడ్డి వివాహానికి హాజరైన వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సాగులో ఉన్న పంటల వివరాలు, వర్షాల ప్రభావంపై ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మణినాథరెడ్డి, రామసుబ్బారెడ్డి కొద్దిసేపు నియోజకవర్గ, జిల్లా రాజకీయాలపై చర్చించుకున్నారు.

ఆశా కార్యకర్తలా! పారిశుద్ధ్య కార్మికులా!

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : టేకూరుపేట వైయస్సార్ క్లినిక్ నందు ఆశా కార్యకర్తలతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న డాక్టర్ ,ఏఎన్ఎంను సస్పెండ్ చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ ఏఐ టీయూ సి జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయుసి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేసే ఆశాలు ఆశా కార్యకర్తలా లేక వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులా అని అధికారులను ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పి హెచ్సీలలో,సబ్ సెంటర్లలో, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లలో ఆశాలతోనే పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని పారిశుద్ధ్య పనులు చేయకపోతే వేతనాలు వెయ్యమని లేదా ఉద్యోగం నుండి వైదొలగాలని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై అనేకమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేసిన మేము ఏ పని చెబితే ఆ పనులు చేయాల్సిందేనని అంటున్నారని అన్నారు. ఆశాలతోనే పారిశుద్ధ్య పనులు చేయించుకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. తక్షణం టేకూరుపేట వైయస్సార్ హెల్త్ క్లినిక్ డాక్టర్ పైన ఏఎన్ఎంపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా, కార్యదర్శి పిడుగు.మస్తాన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా నరేన్ రామాంజుల రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కమలాపురం : స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రవిరెడ్డి తనయుడు, సికె దిన్నె జడ్పిటిసి సభ్యుడు నరేన్ రామానుజన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణులు పార్టీ ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి విశిష్ట స్పందన లభించింది. అంతకుముందే పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్టికల్చర్ సలహా సలహాదారుడు ప్రసాదరెడ్డి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, జెడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంసి పుల్లారెడ్డి, నగర వైస్ చైర్మన్‌లు మారుజోళ శ్రీనివాసులురెడ్డి. మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ ఎం వి సుబ్బారెడ్డి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సభ్యుడు జావిద్ హుస్సేన్, మర్రి సుబ్బన్న, వార్డు కౌన్సిలర్లు ముని రెడ్డి, రాజోలు నిఖిల్ రెడ్డి, నగర కోఆపరేటివ్ సభ్యుడు సురేష్ బాబు, ఇర్ఫాన్ భాష, ఆర్వీఎన్నార్.విజయేంద్ర రెడ్డి. పొడదుర్తి, రమణారెడ్డి, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేందుకే వికలాంగుల దినోత్సవం

జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్

విశాలాంధ్ర-సిద్దవటం : రాజకీయ, సామాజిక, ఆర్థిక సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేందుకే వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం భవిత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలైందన్నారు. 1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన అంశంతో అన్ని దేశాలు వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాయని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, సిద్దవటం సీహెచ్సీ వైద్యాధికారి మధుశేఖర్, ఫిజియో థెరపిస్ట్ రెడ్డి ప్రసాద్, అడ్వకేట్లు రాఘవ, సుధామణి, ఐఇఆర్టి ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు అల్లాడుతున్నారని 44వ డివిజన్ ఇన్‌చార్జి ఖాజాపీర్ అన్నారు. శనివారం 44వ డివిజన్‌లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు డివిజన్‌లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రజలపై మోయలేని భారాలెన్నో మోపుతున్నారని కరెంటు బిల్లులు, చెత్తపన్ను, ఇంటి పన్ను, నీటిపన్ను ప్రతి దానికి ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారి ప్రభుత్వానికి బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సయ్యద్ జాఫర్, టీడీపీ యూత్ జాబేబ్, ఖాజావల్లి, అబ్దుల్ రెహమాన్, తాహీర్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రను విజయ వంతం చేయాలని కమలాపురం సీపీఐ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపుని చ్చారు. శుక్రవారం మండలం కేంద్రంలోని వీఆర్ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో పాద సంబంధించిన గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ముద్ద నూరు మండలం కన్యతీర్థం నుంచి ప్రారం భమై 5 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీలకతీతంగా కలిసి రావాలన్నారు. సీపీఐ కమలాపురం నియోజకవర్గం సహాయ కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య, దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు, మండల కార్యదర్శి పవన్కు మార్, సహాయ కార్యదర్శి రాజా పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-చాపాడు : మండల పరిధిలో ఆర్అండ్ బీ రోడ్లపై మరమ్మతులు చేపట్టారు. ఇప్పటికే మండలంలో రూ.10 కోట్లతో నూతన రోడ్లను నిర్మించారు. ఇదే క్రమంలో దెబ్బతిన్న పాత రోడ్లకు రూ.10.50 లక్షలతో మరమ్మతులు చేస్తున్నట్లు ఆర్ అండ్ బీ ఏఈ దాదాబాషా తెలిపారు. మండలంలోని అన్ని ప్రాంతాలకు ఉన్న రోడ్లు బాగున్నాయని పలు గ్రామాల వెళ్లే దారుల్లో పడిన గుంతలను గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టామన్నారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని ఏఈ చెప్పారు.

మినుము పంట పరిశీలన

విశాలాంధ్ర-రాజుపాళెం : మండలంలోని వెంగళయపల్లె గ్రామానికి చెందిన రైతు గోపిరెడ్డి చౌరెడ్డి సాగు చేసిన మినుము పొలాన్ని శుక్రవారం సాయంత్రం సస్య విభాగం శాస్త్రవేత్త భాగవతి ప్రియ, డీడీ అనురాధ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు చౌరెడ్డి మాట్లాడుతూ రాజుపాళెంలోని మన్యం ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ దుకాణంలో యూపీఎల్ కంపెనీకి చెందిన ఐరీస్ అనే గడ్డి మందును తెచ్చి పంటలో పిచికారి చేశానన్నారు. ఆ తర్వాత రెండు రోజులకు వచ్చి చూడగా పంటంతా పూర్తిగా దెబ్బతిందని, తమను ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం శాస్త్రవేత్త మాట్లాడుతూ పంటకు సంబంధించిన ఏఏ మందులు ఏ సమయంలో ఎప్పుడెప్పుడు పిచికారి చేశారో రైతు నుంచి వివరాలను తీసుకున్నామన్నారు. అనంతరం పంట కోత దశలో క్రాప్ కటింగ్ తీసుకుని దాని ఆధారంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు, కలెక్టరు, కమిషనర్కు నివేదిక అందిస్తామన్నారు. ఏడీఏలు కృష్ణమూర్తి, రమణారెడ్డి, మండల వ్యవసాయాధికారి శివరామ కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల వీఏఏలు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల కేంద్ర పరిధిలోని స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి పుల్లయ్య హాజరయ్యారు. ఎంఈఓ పుల్లయ్య దివ్యాంగులు విధ్యార్థులకు సూచనలను కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, వైకల్యము శరీరానికే కానీ మనసులోని ఆలోచనకు కాదు అన్నారు. వికలాంగులు సకలాంగులు అని ఎన్నో రంగాల్లో అధిగమించారని పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీ కార్మికుల భిక్షాటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా శనివారం 13వ రోజు భిక్షాటన చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తాము బతుకులు వెళ్లదీయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో ఉన్నప్పటికీ తమ ఉద్యమంపై స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ద్వారా తమకు తీపి కబురు అందుతుందని భావిస్తున్నామని వెంటనే ఆ దిశగా జెన్‌కో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అయ్యప్ప భక్తులు శబరిమలకు పాదయాత్ర

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం అంబకపల్లె గ్రామం నుంచి శనివారం అయ్యప్ప భక్తులు కాలినడకన శబరిమలకు బయలుదేరారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో మాలదారణ చేసిన కొంత మంది భక్తులు ఇక్కడ నుంచి గురుస్వామి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కేరల వెళతారు. వందల కిలోమీటర్ల చొప్పున వారు పాదయాత్రగా వెళ్లి కేరళ రాష్ట్రంలోని పంబాతీరాన ఉన్న వెలసిన మణికంఠస్వామిని దర్శించుకుంటారు. ఈ క్రమంలో గ్రామంలో అయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు కాలినడకన బయలుదేరారు. ఈ సందర్భంగా క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని అయ్యప్ప భక్తులు కుటుంబ సభ్యులు, బంధువులు ఆశీర్వదించారు.

వివాహ వేడుకలలో నాయకుల సందడి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రాంనగర్ కాలనీకి చెందిన మెడతాటి వారి వివాహ వేడుకల్లో నాయకుల సందడి నెలకొంది. తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశిభట్ల సాయినాథ్ శర్మ. వివాహ వేడుకలకు హాజరయ్యారు. శనివారం 14 వార్డు రామ్ నగర్ కాలనీకి చెందిన మేడతాటి ఓబయ్య కుమారుడు వంశీ కుమార్ వివాహానికి హాజరై నూతన వధువు వధూవరులను ఆశీర్వదించారు.

ప్రతిభకు పట్టం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లమండలం కృపానగర్ గ్రామా నికి చెందిన రాయపాటి బాలయ్య ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి కి యోగి వేమన యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎ తిమా టిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ నావల్స్ ఆఫ్ మార్లోన్ జేమ్స్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్య కళావతి ఆధ్వర్యంలో నియమితులు అయిన బృందం డాక్టర్ అర్హత ధ్రువీకరించారు. డాక్టర్ బాలయ్య ప్రొఫెసర్ జిల్లెల్ల మెర్సీ విజేత మార్గదర్శనంలో పరిశోధన చేశారు. కృపా నగర్ గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబం నుండి వచ్చిన బాలయ్య బయన్న, హృదయ మేరీల కుమారుడు. ప్రాథమిక విద్య నుండి అత్యంత ప్రతిభతో ఎంతో కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

మిట్స్ కళాశాలలో ఓటరు అవగహన సదస్సు

విశాలాంధ్ర - కురబలకోట : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఓటర్ అవగహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబలకోట తహసీల్దార్ భీమేశ్వర రావు, వి.ఆర్.ఓ హేమాంబర్ రెడ్డి మరియు ఎలక్షన్ ఆపరేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా తహసీల్దార్ భీమేశ్వర రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు.ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని,ఓటు హక్కు వినియోగంలో యువత ముందు ఉండలని,ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై ప్రాధాన్యతను వివరించాలని ఆయన అన్నారు. వి.ఆర్.ఓ హేమాంబర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కేవలం 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు నమోదు ప్రక్రియ చేపట్టేవారు.అయితే మారిన నిబంధనల మేరకు 17 సంవత్సరాల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.అలాంటి వారికి 18 రాగానే ఆన్లైన్‌లో అప్ డేట్ చేస్తారు.దీనివల్ల ఓటు హక్కు సకాలంలో వినియోగించుకునేందుకు అవకాశం దక్కుతుందని,ఒక వేళ 18 సంవత్సరాల నిండిన వెంటనే ఎన్నికలు వస్తే గతంలో ఓటు ఉండేది కాదు.కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం ప్రకారం 17 ఏళ్లు దాటిన వారి వివరాలు కూడా సేకరించి పెట్టుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం:దొమ్మలపాటి రమేష్



విశాలాంధ్ర-రామసముద్రం:వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని మదనపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రమేష్ పిలుపునిచ్చారు శనివారం చెంబకురు పంచాయతీలో ఇదేం కర్మ కార్యక్రమము నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న పన్నుల భారాన్ని వివరించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర మధోగతి పాలైందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎక్కడ చూసినా అవినీతి పరాకాష్టకు చేరిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు అధికారం కట్ట పెట్టకపోతే రాష్ట్రముమరో బీహార్ల తయారవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ మండల తెలుగు యుత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కొండూరు నారాయణరెడ్డి, కృష్ణంరాజు యాదవ్, శివ శంకర్, మాజీ సర్పంచ్, తిప్పన్న, రాజంపేట పార్లమెంట్ కోశాధికారి, సీతప్ప, శ్రీనివాసులు, కదిరప్ప, ఎం వి రమణ, శ్రీనాథ్ రెడ్డి, పరిశీలకుడు ఆర్జే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అంగవైకల్యం ఉన్న వారిని హేళన చేయొద్దు: అదనపు జూనియర్ సివిల్ జడ్జి



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఎంపీడీవో ఆఫీసు సముదాయంలో ఉన్న భవిత స్కూల్ లోఅతి ముఖ్యమైనవికలాంగుల దినోత్సవంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎన్ గాయత్రి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భవిత స్కూల్లో విద్యార్థులతో ముఖాముఖి గా ముచ్చటించారు. మనతోపాటు అంగవైకల్యం కలిగిన వారు అది మన శాపం కాదు అని అది దేవుడిచ్చిన వరమని అలాంటి వారికి మనం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వం ద్వారా రాని వాటిని కూడా వారికి రప్పించే విధంగా తమ తమ బాధ్యతలను నెరవేర్చాలని అలాంటి వారిని దగ్గరికి చేర్చాలని తెలియజేశారు. అంగవైకల్యం శరీరానికి మాత్రమే ఆలోచనకు కాదు అని వికలాంగులు వారికి హేళన చేయడం మంచి పద్ధతి కాదు అని ఇలాంటి వారి కోసం అనేక లిపి వచ్చాయని వాటిని సద్వినియోగం చేసుకొని అందరితో పాటు మీరు కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. రాజ్యాంగంలో అనేక మార్పులు తీసుకు వస్తున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని దివ్యాంగులకు వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని వాళ్లే మనకు ప్రపంచంగా భావించాలని తెలియజేశారు. న్యాయపరమైన ఎలాంటి ఇబ్బందులు అయినా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అలాంటి వాటికి మేము పరిశీలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిరంజన్, సౌకతలి, ఇర్ఫాన్, డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి, పారా లీగల్ వాలంటరీ కట్టప్ప, భవిత స్కూల్ ఉపాధ్యాయురాలు ధరణి, సుబ్రహ్మణ్యం, మురళీధర్ రాజు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏంరవిబాగున్నావా...

రవిచంద్ర రెడ్డిని పలకరించిన మాజీ సీఎం



విశాలాంధ్ర-పీలేరు: పీలేరులోని కడప రోడ్డు మార్గంలో యంయం.ఫంక్షన్ హాల్ నందు కెవి.పల్లెకు చెందిన గీతమ్మ కుమారుడి వివాహ వేడుకలకు నల్లారి బ్రదర్స్ ఇద్దరు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రజా సేవకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త కుప్పం రవిచంద్ర రెడ్డి కూడా వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ తరుణంలో కుప్పం రవిచంద్ర రెడ్డికి సుదీర్ఘకాలంగా నల్లారి బ్రదర్స్ అయినటువంటిమాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆయన సోదరులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలు సుపరిచితులు మరియు నల్లారి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కుప్పం రవిచంద్రరెడ్డిని ఆప్యాయంగా ఏం రవి బాగున్నావా అని పలకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కుప్పం రవిచంద్ర రెడ్డి విశాలాంధ్రతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని సుపరిపాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి మరియు ఆయన సోదరులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పార్టీలకు అతీతంగా నల్లారి కుటుంబాన్ని నమ్ముకున్న వారు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించడం వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కరించడం జరుగుతున్నదని అందుకే నల్లారి బ్రదర్స్ కు పీలేరు నియోజకవర్గంలోతో పాటు రాష్ట్రంలో ప్రజాధరణ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి బ్రదర్స్ తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

ఆకెపాటి తల్లి మృతికి పలువురు సంతాపం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి మాతృమూర్తి ఆకెపాటి అనసూయమ్మ మృతికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హెమనవర్మ, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, జెడ్పిటిసి పోలెంకోట రత్నమ్మ, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ తదితరులు పాల్గొని అనసూయమ్మ పార్థివ దేహంపై పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు.

ఆకేపాటి అనసూయమ్మకు ఘన నివాళులు

నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, అధికారులు

విశాలాంధ్ర -రాజంపేట: జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ హైదరాబాదులో తుది శ్వాస విడిచారు. శనివారం ఆకేపాడు గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ చైర్మన్ స్వగృహం ఎస్టేట్లో ఆమె భౌతికకాయాన్ని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో కోదండరామిరెడ్డి, డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్ఐ భక్తవత్సలం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ మృతి చెందిన వార్త తెలియగానే జిల్లా వ్యాప్తంగా, ఆకేపాడు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఘన నివాళులు అర్పిస్తున్నారు.

లాభాలొచ్చే పంటల్నే రైతులు పండించేలా ప్రోత్సహించాలి:జెసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:లాభాలొచ్చే పంటల్నే రైతులు పండించేలా అధికారులు ప్రోత్సహించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో వ్యవసాయ మరియు అనుబంధరంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చా కార్యక్రమం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం రైతుల పట్ల, వ్యవసాయం పట్ల అత్యధిక శ్రద్ధ చూపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వైయస్సార్ రైతు భరోసా, సున్న వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, తదితర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ స్థితిగతులను గురించి జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ వివరించారు. వివిధ మండలాల నుండి వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు, సభ్యులు, రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా అధికారులు శాఖా పరంగా అమలు చేస్తున్న పథకాలను వివరించారు.సమావేశం అనంతరం జిల్లాలోని పాడి రైతులకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్య దూడల ఉత్పత్తి పథకము(లింగ నిర్ధా రిత వీర్యం ద్వారా) పెయ్య దూడలు పుట్టాలి - రైతన్నకు లక్ష్మీ కాళ పట్టాలి ఆంధ్రప్రదేశ్ పశుగణ అభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బ్రోచర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన, మత్స్యశాఖ, ఏపీఎంఐపి, సిరికల్చర్ తదితర అనుబంధ శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ మరియు అనుబంధశాఖల అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దీన్నేపాడు రవిరాజు, బోడ్ షావలి, వివిధ మండలాల నుండి వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు, సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



విశాలాంధ్ర-నందలూరు :: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని మంగళగిరి ఉండవల్లి నందు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ బాబు పలు సూచనలు చేసినట్లు సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా పయనించాలని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త సంసిద్ధం కావాలని, త్వరలో జనవరి 28వ తారీకు నుంచి ప్రారంభించే పాదయాత్రలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, లీడర్లు పాల్గొని జయప్రదం చేయాలని లోకేష్ సూచించినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని మనందరి ఆకాంక్ష కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పార్టీకి పనిచేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం ప్రారంభం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణంలోని గునికంట్ల రోడ్లో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయాన్ని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రాయచోటి పట్టణానికి ఇతర జిల్లాల నుంచి పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది వలస వచ్చి రాయచోటి పట్టణంలో భవణ నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారని వీరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న క్లైములు పరిష్కారం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, అధ్యక్షుడు శ్రీనివాసులు,చెన్నయ్య, ఫయాజ్, వెంకటరమణ,నాగరాజు,మునేంద్ర,చిట్టెమ్మ,రూప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలు మండలంలో భవిత కేంద్రం లోశనివారంనాడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులు తల్లిదండ్రులకు దేవుడు ఇచ్చిన బిడ్డలు.అన్ని విషయాలలో వాళ్లకు మన సహాయ సహకారాలు అందించి, వారి ఉన్నత విద్యా అభివృద్ధికి మన వంతు సాయం అందజేయడం ఎంతైనా ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి దివ్యాంగుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించి వారి భవిష్యత్తుకు ఉన్నతంగా తీర్చిదిద్దుటకు అందరూ తోడ్పడవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు మస్తాన్, భవిత సెంటర్ ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, సహోపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ చౌడవరం మహేశ్వర్ రెడ్డి, స్వీట్స్ పిల్లలకు, తల్లిదండ్రులకు పంచడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు అందరికీ భోజనాలు అందించారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు : దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే మనోధైర్యంతో అద్భుత విజయాలు సాధిస్తారని ఐ.ఈ.ఆర్.పి వి.ఖలందర్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగు విద్యార్థులను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికితీయలన్నారు.ప్రభుత్వం రవాణా భత్యం, రక్షణ భత్యం,ఇంటివద్దే విద్యనభ్యసించేలా అన్ని చర్యలు చేపట్టిందన్నారు.ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని వారి ఎదుగుదలకు దోహదపడాలన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగు విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది నరసింహా రెడ్డి, సాంబశివ, శంకర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర-చిట్వేలి : మండల సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షుడు చంద్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి అధ్వర్యంలో ఎంపీడిఓ మోహన్ సభాధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ పశు వైద్యం కోసం 1962ఫోన్ చేస్తే ఉదయం 8నుండి సాయంత్రం 5గంటలలోపు ఇంటి వద్దనే వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ఉద్యానవన శాఖ అధికారి అయేషా మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని విపత్కర పరిస్థితుల్లో ఈ స్టేట్మెంట్ ద్వారానే పంటనష్టం అందజేస్తారాన్నరు. అరటి రైతులకు గిట్టబాటు దరలేదని దానిపై తగు చర్యలు తీసుకోవాలని అలాగే రాజంపేట నుండి చిట్వెల్ కి కోడూరు నుండి చిట్వెల్‌కి సాయంత్రం ఎనిమిది గంటల తర్వాత బస్సు సర్వీస్ లేక చాలా ఇబ్బందులూ ఎదుర్కుంటున్నారని రవాణా శాఖ వారు తగు చర్యలు తీసుకొని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.మండలంలోని అన్ని శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబర్లు సర్పంచులు చెవ్వు శ్రీనివాసులురెడ్డి ఏల్వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

లింగ వివక్షత నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర-వీరబల్లి : లింగ వివక్షత నిర్మూలనకు అందరూ కృషి చేయాలని యునేసేఫ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్ సింగ్ అన్నారు. శనివారం గ్రందేవాండ్లపల్లి హైస్కూల్ నందు జరిగిన జెండర్ మాసోత్సవాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ లింగ వివక్షత, బాల్యవివాహాలు,లైంగిక నేరాలనుండి పిల్లల రక్షణ,గృహ హింస వంటివి సమాజానికి ప్రమాదాకాలన్నారు.రక్తహీనత పై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించి జండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎపియం ఖాదర్ వలి,సీసీలు బాలగుర్రయ్య, శంకర్ నాయక్, సుబ్బరాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవినాథబాబ్, రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి డాక్టర్ శారద పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక భవితా కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జి డాక్టర్ శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో ఏర్పడిందని వికలాంగుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు తోడ్పడాలన్నారు. దివ్యాంగులు మానసిక,శారీరక ,రాజకీయ, సామాజిక, ఆర్థిక, ఎదుగుదలకు ప్రభుత్వాలు తోడ్పడాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫిజియోథెరపీ చేయించి వారిని మానసిక ఒత్తిడి నుంచి సమాజంలో తిరిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ అథారిటీ కమిటీ సభ్యుడు వీరబల్లి చెన్న కృష్ణయ్య, న్యాయవాదులు సిద్దయ్య, మండల విద్యాశాఖ అధికారి చక్రినాయక్, ఉపాధ్యాయుడు జనార్ధన, దివ్యాంగు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకేపాటి అనసూయమ్మకు ఘన నివాళులు అర్పించిన యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తల్లి అకేపాటి అనసూయమ్మ స్వర్గస్థులైనారు. సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం నేత యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి మిన్నమరెడ్డి గంగిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి మండల వైస్ ఎంపీపీ కదిరి చేని రెడ్డమ్మ, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కరీం బాషా, మోహన్ రెడ్డి, విశ్వసాగర్ రెడ్డి, బాబు రెడ్డి, మేకల ఖాజా భాషా, రసీదు పార్థీవదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కస్తూరిరాజు గారి పల్లి గ్రామం దిగువ బత్తెనపల్లికి చెందిన షేక్ సమీర్ (20) అనే యువకుడు శనివారం తెల్లవారుజామున ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. దిగుబత్తలపల్లికి చెందిన సమీర్ మద్యం మత్తులో ఇంటికి వెళ్ళాడని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురై మద్యం మత్తులో ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెందినట్లు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

విశాలాంధ్ర-పెనగలూరు: ఉపాధి హామీ పథకం పనులలో కూలీలు కోరిన వెం టనే పనులు కల్పించాలని పీడీ మద్దిలేటి అన్నారు. శుక్రవారం 2020-21, 2021-22 సంవత్సరాలకు ఉపాధిహామీ పథకంలో వేతన చెల్లింపులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ఈ ప్రజావేదికకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2020-21, 2021-22 సంవత్స రాలకు కలిపి మండలంలో రూ. 19 కోట్ల ఉపా ధిహామీ పథకం ద్వారా పనులు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూలీలు అడిగిన వెంటనే పనులు కల్పించే విధంగా ఉపాధి సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. పాఠశాలలు, కార్యాలయాల్లో నాటిన చెట్లు చనిపోతే వాటి స్థానంలో నూతనంగా చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్టీ కన్నారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి సుశీల, ఏపీడీ రవికుమార్, ప్రతాప్, డీవీఓ ప్రసాద్, ఏపీఓ మురళి, ఈసీ సుబ్బ రాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీఆర్పీలు పాల్గొన్నారు.

ఆర్‌బికెలను తనిఖీ చేసిన డీఏఓ

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధిలోని మోటకట్ల, నారాయణరెడ్డిపల్లెలలోని రైతు భరోసా కేంద్రా లను జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహే శ్వరమ్మ శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలలో మొదటి శుక్రవారం ఆర్బీకేలలో రైతులకు సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆర్బీకేలను పరిశీలించి, రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, పొలాల్లో వేసిన పంటలను నమోదు చేస్తున్నారా లేదా అన్న విషయాలపై ఆరా తీశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అంకిత, సందీప్ కుమార్, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కెవి. పల్లి : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కేవీ పల్లి మండలం భవిత పాటశాలలో మండల విద్యాశాఖాధికారి మరియు జెడ్పీటీసీ గజ్జల శృతి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.వి .రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పిల్లలకి కల్పించే సౌకర్యలను తల్లితండ్రులకు తెలియ చేయడం జరిగింది.పిల్లలకి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అలాగే పిల్లలకి వినికిడి యంత్రాలను మరియు వీల్ చైర్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రెడ్డి బాషా,మండల జెడ్పీటీసీ గజ్జల శృతి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.వి రమణభవిత పాటశాల ఉపాధ్యాయుడు నేతాజీ ,మరియు ఉపాధ్యాయులు, సి.అర్.పి ,తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

గ్రామాల అభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-పుల్లంపేట : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆకాంక్ష అని వత్తలూరు ఉపసర్పంచ్ మూరి శంకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వత్తలూరు పం చాయతీలోని మల్లెంవారిపల్లి గ్రామంలో శుక్రవారం నూతన పైపులైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి అందజేసిన రూ. 5 లక్షల నిధులతో పైపులైన్ తోపాటు మోటార్ ను బిగించనున్నట్లు తెలి పారు. నిధులు మంజూరు చేయించిన కొల్లం గంగిరెడ్డికి పంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

నెట్‌బాల్లో నల్లపరెడ్డిపల్లి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెనగలూరు: కడప జిల్లాలో జరిగిన నెట్‌బాల్ సెలక్షన్‌లో నల్లపరెడ్డిపల్లి హైస్కూల్ క్రీడాకారులు ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయుడు రమణ య్యశెట్టి తెలిపారు. అండర్-17 కేటగిరిలో తులసీ, పల్లవి, దిలీప్, భాస్కర్ గౌడ్‌లు ఎన్నికై నట్లు తెలిపారు. అలాగే అండర్-14 కేటగిరిలో విష్ణువర్ధన్, లోకేశ్వర్ రెడ్డి, జమీలా, హరితలు ఎన్నికయ్యారన్నారు. వీరందరూ నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మల్లూరు హైస్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర-చిన్నమండెం : అండర్-17 విభాగం ఖోఖో క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని అంజలి ఎంపికైనట్లు మల్లూరు హైస్కూల్ హెచ్ఎం ఆం జనేయులునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అంజలిని, వ్యాయామ ఉపాధ్యాయుడు రామచంద్రలను హెచ్ఎంతో పాటు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బయారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు అభినందించారు.

అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని ట్రస్ట్ కు అప్పగింత

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: చిప్పిలి పంచాయతీలో ఉన్న బాల అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని ఎండోమెంట్ పరిధిలో ఉన్న దేవసానాన్ని అయ్యప్ప స్వామి ట్రస్టుకు చిప్పిలి 5 సంవత్సరాలు పాటు ట్రస్ట్ చైర్మన్ రెడ్డప్ప రెడ్డికి అప్పగిస్తున్నట్లు ఈవో వెంకటరమణ ఎండోమెంట్ అధికారి విశ్వనాథం తెలిపారు. దేవస్థానం చైర్మన్ రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారుల సూచనలు సలహాలు మేరకే పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుజీవి రమణ, ఆంజనేయులు, సోమశేఖర్ రాజన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

వాహనాల వేలంలో రూ.1,28 లక్షల ఆదాయం



విశాలాంధ్ర-మదనపల్లి: వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో శనివారం వాహనాల వేలం జరిగింది. వేలంలో ప్రభుత్వానికి రూ.1.28,600 లక్షల ఆదాయం వచ్చింది. ఇందుకు సంబంధించి డిఎస్.పి శ్రీనివాసరావు, సీఐ మురళీకృష్ణ, ఎస్సై హరిహర ప్రసాద్ తెలిపిన వివరాలు.. మదనపల్లి ఒకటో పట్టణ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ పలు వాహనాలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బహిరంగ వేలంలో పలువురు పాల్గొని వాహనాలను దక్కించుకున్నరన్నారు. వేలంలో ప్రభుత్వానికి రూ.1,28, 600 ఆదాయం వచ్చిందని తెలిపారు.

పిల్లలకు బట్టల పంపిణీ



విశాలాంధ్ర- రాయచోటి టౌన్:రాయచోటి పట్టణంలోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఉపాధ్యాయుడు వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యంగులమని అధైర పడకుండా ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో చదివినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలని అందిపుచ్చుకొని ఉన్నత వ్యక్తులుగా రాణించాలన్నారు. దివ్యాంగ విద్యార్థులను తక్కువచేసి మాట్లాడడం, ఎగతాళి చేయడం వేరుగా చూడడం తప్పు అన్నారు. వారిని స్నేహపూర్వకంగా మాట్లాడించాలన్నారు.అనంతరం దివ్యంగులకు బట్టలను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ పోటీలకు సంబేపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర-సంబేపల్లె : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లె హైస్కూల్ విద్యార్థినులు వర్షిణి, వైష్ణవిలు ఎంపికైనట్లు హెచ్ఎం నర్సింహారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రత్యే కంగా అభినందించారు. వర్షిణి, వైష్ణవిలు మానవుల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరి రక్షించడానికి క్రాప్స్ అండ్ పొల్యూషన్ గార్డ్ అనే ప్రాజెక్టుపై నివేదికను సమర్పించారు న్నారు. వీరికి గైడ్ టీచర్ జీవశాస్త్ర ఉపాధ్యా యుడు ఓబుల్ రెడ్డి వ్యవహరించారని హెచ్ఎం పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - మదనపల్లె : దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రోజా ఫ్లాట్స్ ఏరియా నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి చిన్నారి బాలబాలికలకు పంచి పెట్టారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లి దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.మౌలాలి ఆధ్వర్యంలో చిన్నారులకు పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పొగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్లను పెరిగిన ధరలకు అనుగుణంగా కల్మషం ఎరుగని చిన్నారుల మధ్యలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ గొంగడి కృష్ణమూర్తి మాట్లాడుతూ దివ్యాంగులు,సకలాంగులు స్నేహభావంతో కలిసి మెలిసి ముందుకు సాగాలని,దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని అందించాలని కోరారు.వికలాంగుల పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం ఆంక్షలను సడలించి అర్హులందరికీ అందేవిధంగా న్యాయం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో చైతన్య సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఎం.పి.ఆనందన్,రఘు, వెంకటేష్,ఖాజా,ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ కవితా రాణి మరియు గిరిజమ్మ,జివిఎస్ బాబు, చిన్నారి బాల బాలికలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -గుర్రంకొండ: అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా స్థానిక బజారు వీధిలో ఉన్న దివ్యాంగుల పాఠశాలలో శనివారం జడ్పిటిసి ముక్తార్ అలీ ఖాన్, గుర్రంకొండ పార్టీ ప్రత్యేక ఆహ్వానితులు ఎస్ యోగేంద్ర (అప్పల్ల) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు వారికి కావలసిన చైర్లను వీల్ చైర్లను దివ్యాంగుల అందజేశారు . సమస్యలు ఉన్నవారికి వెంటనే డాక్టర్, పంచాయతీ సెక్రెటరీ పిలిపించి వారికున్న సమస్యలను అక్కడే పరిష్క రించారు. దివ్యాంగులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి శనివారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో చేరారు. పోలీసుల కథనం మేరకు అనంతపురం జిల్లా కదిరి మండలంలోని దొన్ని కోటకు చెందిన ఆంజనే యులు (50) కురబలకోట మండలంలోని అంగళ్ళులో గొర్రెల సంతకు వచ్చాడు. బస్సు దిగి రోడ్డు దాటి సంతకు వెళ్తుండగా కురబలకోటకు చెందిన రహంతుల్లా (27) ద్విచక్ర వాహంలో వేగంగా వెళుతూ ఆంజనేయులు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆంజనేయులు తో పాటు రహమతుల్లా సైతం గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి ప్రథమ చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు. కట్టనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె, నందలూరు గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ బూతులను పరిశీలించినట్లు డిప్యూటీ తాసిల్దార్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నందలూరు పంచాయతీలోని 90, 91, 92, 93, పోలింగ్ కేంద్రాలు నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 94 నుండి 104 మొత్తం 11 పోలింగ్ కేంద్రాలు పరిశీలించామని తెలిపారు. 6,7,8 అప్లికేషన్ల ద్వారా చేర్పులు, తొలగింపులు, మార్పుల దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నూతన ఓటర్ల జాబితాను త్వరలో విడుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్రశేఖర్ రాజు, మహిళా పోలీసు సంయుక్త, వీఆర్ఏ దేవి ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలి రేట్లు అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు రెండు నెలల క్రితం పెంచిన కూలి రేట్లు వెంటనే అమలుచేయాలని ఏఐటీయూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ , జిల్లా

వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది గాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలు పరిష్కారం చేయా లని కోరుతూ శని వారం రాయచోటి సివిల్ సప్లయ్ పాయింట్ వద్ద వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబశివ ,సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ హమాలీల కూలి రేట్లు పెంచి ఇప్పటికీ రెండు నెలలు గడుస్తోందని,ఇంత వరకు జీఓ విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు.పెండింగ్లో ఉన్న దసరా బోనస్ ఇవ్వాలని, కొంతమందికి పెండింగ్లో ఉన్న పియఫ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.హమాలీల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 29,30 తేదీలల్లో విధులు బహిష్కరించాలని హమాలీలకు పిలపు నిచ్చారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, సివిల్ సప్లయ్ హమాలీలు క్రిష్ణయ్య, వెంకటనరసింహ, సంపత్ కుమార్, రామ్ ప్రసాద్, ఆంజినేయులు, రమణ,షఫి, శ్రీనివాసులు, రామకృష్ణ, నాగేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సి.సిపుటేజ్ ఆధారంగా పోగొట్టుకున్న బంగారం రికవరీ

బాధితులకు అందజేసిన పీలేరు అర్బన్ సిఐమోహన్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: సి.సిపుటేజ్ ఆధారంగా పోగొట్టుకున్న బంగారం రికవరీతో పాటు పోగొట్టుకున్న బంగారాన్ని బాధితులకు పీలేరు అర్బన్ సిఐమోహన్ రెడ్డి అంద జేశారు. పీలేరు బాధితుల కథనం మేరకు కేవీ.పల్లి మండలం మారెళ్ల గొల్లపల్లెకు చెందినవారు బండ వడ్డి పల్లె దగ్గర ఆటోలో పీలేరు వచ్చారు. ఈ క్రమంలో తమ వెంట తెచ్చుకున్న 15గ్రాముల బంగారంతో పాటు కొన్ని రోల్డ్ గోల్డ్ నగలు మరచి ఆటో దిగి వెళ్లిపోవడంతో ఆటో డ్రైవర్ గమనించ కుండా వెళ్ళిపోయారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం గురువారం జరిగింది. బంగారు నగలు పోగొట్టుకున్న బాధితులు పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే అప్రమత్తమైన పీలేరు అర్బన్ సి ఐ మోహన్ రెడ్డి సిసి కెమెరాల్లో నమోదైన రికార్డు పరిశీలించి కే.వి పల్లి,మండలం వగళ్లకు చెందిన ఆటోగా గుర్తించారు. పీలేరు, కేవీ పల్లి కి తిరిగేషేర్ ఆటోగా కనుగొన్నారు. ఆటో డ్రైవర్ కు పిలిపించి విచారించగా బాధితులు పోగొట్టుకున్న బంగారం, రోల్డ్ గోల్డ్ వస్తువులను అప్పగించాడు. బాధితు లను పిలిచి వారి సొత్తు వారికి అందజేసి, ప్రయాణాల్లో ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని సి ఐ మోహన్ రెడ్డి కోరారు.

మాజీ సీఎం కిరణ్ ఆత్మీయ పలికరింపు

రాజకీయ సమీకరణ దేనికి సంకేతం?

విశాలాంధ్ర -గుర్రంకొండ: ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గంలో శుక్ర, శని వారా లలో సుడిగాలి పర్యటన చేశారు. పీలేరు ఒక శుభ కార్యక్రమంలో ఒకే వేదిక పై అన్నదమ్ములు కిరణ్ కిషోర్ కన బడడంతో అన్నమయ్య జిల్లాలో ఒక బలమైన సంకేతం ప్రజల వెళ్లింది. ఇప్పటికే పలు డిబేట్ ల లో కిరణ్ రాబోయే రోజులలో చురకైన పాత్ర రాజకీయాలలో పోషిస్తానని తెలపడంతో దీనికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం గుర్రంకొండ మండలం లోని తరిగొండ అమలేపల్లి గ్రామాలలో పాత కార్యకర్తలకు ఆప్యాయంగా పలకరించడం కుమారునికి పరిచయం చేయడం అందరికీ ఆకట్టు కుంది. అందులో భాగంగానే తరిగొండలో వైసీపీ వారు గౌరీ శ్రీనివాసులు ఇంటిని ధ్వంసం వారి కుటుంబాన్ని గాయపరచడం చేయడం ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఇటీవల కాలంలో అల్లేపల్లి మాజీ సర్పంచ్ సీతారామయ్య మరణించడంతో వారి కుటుంబం జగన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కార్యకర్తలకు పేరుపేరునా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు . వీరి వెంట మాజీ ఎంపీటీసీ ఏజ్ అహ్మద్, మాజీ ఖాజీ బోర్డు నెంబర్ ఎం ఎల్ ఎన్ మూర్తి రావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, తెరగుండా రెడ్డన్న , సీతారామయ్య, మాజీ సర్పంచ్ రెడ్డప్పరెడ్డి, రమణ కిరణ్ అభిమానులు పాల్గొన్నారు.

నాచురల్ గ్యాస్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కంప్రోజల్ నాచురల్ గ్యాస్ వినియోగదారులు సద్విని యోగం చేసుకోవాలని తద్వారా వాహనాల ఇంధన ఖర్చు బారం తగ్గుతుందని ఏ జి పి ప్రథం సంస్థ రాష్ట్ర అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శంకర్, రీజినల్ హెడ్ వెంకటేశ్ లు తెలియజేశారు. శనివారం పట్టణ పరిధిలోని వైసీపీ నాయకులు, మునిసిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథ రామిరెడ్డి, శ్రీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయ లకు చెందిన శ్రీ విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్లో ఏజీపి ప్రథం కంప్రోజల్ న్యాచురల్ గ్యాస్ ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంప్రోజల్ నాచురల్ గ్యాస్ ఒక కేజీ రు 88 లకే లభిస్తుంది అన్నారు. పెట్రోల్ డీజిల్ కంటే ఇంధన ఖర్చులు తక్కువగా ఉంటాయని, మైలేజీ కూడా అధికంగా ఉంటుందన్నారు. వాహనదారులకు ఈ గ్యాస్ సౌకర్యంతో మరింత పొదుపు కలుగుతుందన్నారు. ఇదివరకే అనేక ప్రాంతాలలో ఏర్పాటు చేశామని, వినియోగదారుల నుంచి మంచిగా స్పందన లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా వారు పలు వాహనాలకు కంప్రజాల్ న్యాచురల్ గ్యాస్ ను పట్టి ప్రారంభించారు.

అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ సిలెండర్,స్టవ్ వితరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటీ టౌన్ ఆధ్వ ర్యంలో బిరాం సాబ్ విధి అంగన్వాడీ కేంద్రానికి శనివారం సీలండర్, గ్యాస్ స్టవ్ ను వితరణ చేశారు.సుండుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన దాత నరేంద్రాచారి గ్యాస్ సీలండర్, స్టవ్ ను అందజేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారంతో లైన్స్ క్లబ్ సేవలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. దాతల సహకారం ఇలాగే ఉంటే భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.సీలండర్ స్టవ్ కావాలని లయన్స్ క్లబ్ సభ్యులకు తెలియజేయగానే తమకు సీలండర్ ,గ్యాస్ స్టవ్ ను దాత నరేంద్రాచారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటీ టౌన్ వారు మా అంగన్వాడీ కేంద్రానికి వితరణ చ3సించేందుకు అంగన్వాడీ వర్కర్ హాజీరా, సహాయకురాలు జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హరి,లయన్స్ క్లబ్ సభ్యులు బాబులు పాల్గొన్నారు.

లైబ్రరీ భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ అధ్వర్యంలో శనివారం కళాశాల అవరణంలో లైబ్రరీ గది నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా హర్షలతా పంకజ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా నిర్మాణానికి నోచుకున్నప్పటికి అంసపూర్ణంగా లైబ్రరీ గదులు వుండిపోయాయన్నారు. కమిటీ సభ్యులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ అసంపూర్తిగా వున్న భవనాన్ని తన సొంత నిధులతో నిర్మించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం శు భపరిణామం అని అన్నారు. కలశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. లైబ్రరీ అందుబాటులో వుంటే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశు, మల్లికార్జున, అధ్యాపకులు మునియా నాయక్, రామాంజనేయులు, ఎస్ ఎమ్ డి బాషా, ప్రసాద్, జబీవుల్లా పాల్గొన్నారు.

ఆకేపాటి అనసూయమ్మకు ఘన నివాళులు

- నివాళు లర్పించిన ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు

విశాలాంధ్ర -రాజంపేట : ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ హైదరాబాదులో తుది శ్వాస విడిచారు. శనివారం ఆకేపాడు గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి స్వగృహం ఎస్టేట్లో ఆమె భౌతిక కాయాన్ని ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో కోదండరామిరెడ్డి, డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్ఐ భక్తవత్సలం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ మృతి చెందిన వార్త తెలియగానే జిల్లా వ్యాప్తంగా, ఆకేపాడు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఘన నివాళులు అర్పించారు.

గోడ పత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పీలేరు: ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గోడ పత్రిక ను పీలేరు ప్రాంతీయ వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ ఆవిష్క రించారు. ఈనెల 11వ తేదీన విజయవాడలో జరుప తలపెట్టిన ఏపీ పబ్లిక్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వజన మహాసభ సంబంధించిన గోడ పత్రికను చిత్తూరు జిల్లా పీలేరు ప్రాంతీయ వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ శనివారం తమ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఏ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల కోసం నాటి నుండి నేటి వరకు అనేక సమస్యల సాధనకై పోరాడుతున్న ఏకైక అలుపెరుగని యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అని ఆయన అన్నారు.యూనియన్ సర్వసభ్య సర్వజన మహాసభ ఈ నెల 11వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు జి. ఆస్కారావు నిర్ణయించారన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి వేల సంఖ్యలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు హాజరై తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం ఇచ్చే సందేశాన్ని స్వీకరించాలని నాయకులు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి డిస్టిక్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మీనారాయణ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరవు,ఎం కుసుమ తాలూకా ప్రెసిడెంట్,మోహన్ అసోసియేట్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల దరి చేరని సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కెవిపల్లి: సంక్షేమ ఫలాలు దళితుల దరి చేరడం లేదని యస్సి, యస్టీ, మానిటరింగ్ సమావేశంలో సిపిఐ నాయకులు టీ.ఎల్ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో దళితవాడలో సమస్యల పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికారి, యంఆర్,ఓ, ఆజారుద్దీన్ అధ్యక్షతన మండలంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలోని కులసంఘాలతో, అన్ని గ్రామ పంచాయితీల దళితుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండలంలో దళితులకు, వారి కుటంబాలకు సరిగా చేరలేదని, ప్రధానం గా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో, దళితులకు పనికావాలని అధికారులకు, ఫీల్డు ఆసిస్టెంటుకు రాతపూర్వకంగా తెలిపినా, న్యాయం జరుగలేదని, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో, కలిసి కరువు పనులు, యంత్రాలతో పనులు చేసి బిల్లులు చేసుకుంటు న్నారని, అసలే కూలీలకు చాలా అన్యాయం, ఉపాధి హామీ పథకంలో జరుగుతు న్నాయని, అదేక్రమంలో, దళితులకు వ్యవసాయ రంగంలో చాలా వెనుకబడి వున్నారని ,గ్రామ సచివాలయాలలో, రైతు భరోసా కేంద్రాలలో పేదలకు సంక్షేమ ఫధకాలు చేరలేదని సీపీఐ పీలేరు డివిజన్ నాయకుడు, టీ,యల్ వేంకటేశ్, అధికారులను నీలదీశాడు. ఇలాంటి కార్యక్రమాలను మండల అధికారులు సమస్యలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కింది స్థాయి అధికారులతో దళితవాడలలో సంక్షేమ పథకాలు అందరికి దక్కాలని తెలిపారు. అదేక్రమంలో దళిత సంఘాల నాయకులు పలు సమస్యలను మండల అధికారులతో తెలిపితే అధికారులు అందరి సమస్యలపై న్యాయం చేస్తామని, విలేకరులతో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యంఆర్ఓ, యంపిడిఓ పోలీసుశాఖ, ఏయస్ఐ డిటీ, రెవెన్యూ న్యూశాఖ, వ్యవసాయ శాఖ, మండల అధికారులు, బ్యాంకింగ్, యాజమాన్యం ఇంకా అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-నందలూరు : దివ్యాంగులని హేళన చేయకుండా వారిని ప్రతి ఒక్కరు ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణించగలరని నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి తెలిపారు. శనివారం నాగిరెడ్డి పల్లె పంచాయతీ పరిధి ఇసుక పల్లెలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంగిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలు ఉపకార వేతనాలు, రవాణా బత్యము, ఎస్కార్ట్ అలవెన్స్, చిన్నపాటి శస్త్ర చికిత్సలు లాంటివి సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల సమస్యలను అడిగి తెలుసుకుని పలు సలహాలు ,సూచనలు అందజేశారు. మాజీ ఎంఆర్పి అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులు శాస్త్రవేత్తలుగా, గొప్ప గొప్ప క్రీడాకారులుగా, ఐఏఎస్ స్థాయి ఉద్యోగాలలోను రాణిస్తున్నారని, వీరికి ప్రత్యేక రిజర్వేషన్లు కూడా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, ఐఈఆర్పిలు శ్రీదేవి, రంగస్వామి, ఉపాధ్యాయులు చంద్ర, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో 'ఇదేం ఖర్మ' లో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని ఇందిరా నగర్ ప్రాతంలో ఇదేం ఖర్మ' రాష్ట్రానికి కార్యక్రమం తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో రెండవ రోజు చేపట్టారు. ఈ కార్యక్రమం టీడీపీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి,బాబురెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లెల రెడ్డి భాష,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్ప రెడ్డి,టీడీపీ రాష్ట్ర సాధికార కమిటీ బీసీ కార్యదర్శి పురం రామ్మూర్తి,మాజీ మండల అధ్యక్షులు ఆమర నాద రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్ను పెంపు, పెట్రోల్ డీజిల్ ధరలు అధిక రేట్లు, నిత్యవసరాల ధరలు పెంచి, చెత్త పన్ను, ఆస్తి పన్ను అంటూ బాదుడే బాదుడు ప్రజలపై భారం మోపుతూ, అన్ని పన్నులు వసూళ్ల చేస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా దోపిడీ చేస్తున్నారని, ఒక్కసారి అవకాశం అంటే నమ్మి ఓటే సినందుకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ ఇంటింటా తిరిగి కర పత్రాలతో తెలియజే శారు.గత మూడున్నర సంవత్సరాలు గా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రం ద్వారా ప్రజల నుండి లిఖిత పూర్వ కంగా తీసుకొని వారి మొబైల్ నెంబరు నుండి మాతో కలసి పోరాడేందుకు 9261292612' నెంబరుకు మిస్డ్ కాలిచ్చి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ పీర్, రాజంపేట తెలుగు యువ త అధికార ప్రతినిధి స్పోట్స్ మల్లి, గాండ్ల విజయ్ కుమార్, సుబ్బ య్య, ఎర్ర సీన, బుజ్జు, రహంతుల్లా, మైనార్టీ నాయకులు ఛాన్బాషా, షౌఖత్, కెజిఎన్ రెడ్డి బాష, ఇందిరమ్మ కాలనీ మునాఫ్, ఎస్.సి.సంఘం అధ్యక్షులు సుభాష్, ఇస్మాయిల్, రెడ్డి, వసంతల రాజ, వరంపాటి రెడ్డెప్ప రెడ్డి, ముని,అబీద్, రెడ్డెయ్య నాయుడు, హరి, రామ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.